www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily | మంగళవారం 1, సెప్టెంబర్, 2026

# తెల్లం కల్లోలం

## - కాంగ్రెస్ కకావికలం

8 లో..






- -ఎమ్మెల్యే చుట్టూ అవినీతి వలయం
- - వివాదాస్పద కోటరీ తో పార్టీకి నష్టం
- -కొంపముంచుతున్న వెంకట్రావ్ సిసి వ్యవహారం
- - తప్పనిసరి పరిస్థితుల్లో సమర్ధించుకునే ప్రయత్నం
- - రూ.10 కోట్ల కుంభకోణం...కాంగ్రెస్ పరిస్థితి ప్రశ్నార్ధకం
- - నియోజకవర్గ వ్యాప్తంగా తలలు పట్టుకున్న కాంగ్రెస్ నేతలు
- - సమర్ధనీయం కానీ అంశంలో హస్తం నేతల ఎదురుదాడి
- - ప్రజల్లో మరింత వ్యతిరేకత పెరుగుతున్న పరిస్థితి
- - ఉద్యోగ దోపిడీపై ఉవ్వెత్తున నిరసన
- - బిఆర్ఎస్ చేతికి చిక్కి విలవిల
- - వసూళ్ళ వ్యవహారం పై "రావులపల్లి" ఆగ్రహం
- - బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం
- - భద్రాద్రి నియోజకవర్గంలో రగులుతున్న రాజకీయం

## రీ – సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి



4లో

**జిల్లా కలెక్టర్ అంకిత్**

**ఐ.డీ.ఓ.సీ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో తాహసిల్దార్లు, సర్వేయర్లతో సమీక్షా సమావేశం**

**భద్రాద్రి కొత్తగూడెం,(భద్రాద్రిన్యూస్):** భద్రాద్రి జిల్లాలో భూ రీ – సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం జిల్లాలోని ఐ.డీ.ఓ.సీ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ,డీ.ఆర్.ఓ పద్మావతి,సర్వే ల్యాండ్ రికార్డ్ ఎ.డి. శ్రీనివాస్ లతో ..

### అధికారులు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించి

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



2లో

**–రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**

**భద్రాద్రి న్యూస్ మహబూబాబాద్**

సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై ఉమ్మడి వరంగల్‌జిల్లా సమావేశాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ఎంపి లు కడియం కావ్య, పోరిక బలరాం నాయక్,ఉమ్మడి జిల్లాలకు సంబందించిన శాసనసభ్యులతో కలిసి సమీక్షించారు.

### అధికారులు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించి

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి





**మొదటి పేజీ తరువాయి**

ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ అధికారులు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. మంచి పనితీరు కనబరిచే అధికారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, అక్రమాలకు పాల్పడే లేదా ప్రజలను ఇబ్బందులకు గురిచేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం వెనుకాడదని హెచ్చరించారు.

22ఏ నిషేధిత జాబితా, భూ సమస్యలు తదితర అంశాలపై అధికారులు నిబంధనలకు విరుద్ధంగా సొంత నిర్ణయాలు తీసుకోవద్దని మంత్రి గారు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉత్తర్వులు జారీ చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదన్నారు. అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రతి నెల కనీసం ఒకటి లేదా రెండుసార్లు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కారం చూపాలని సూచించారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంస్కరణ ప్రజలకు చేరేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.తెలంగాణ లోని ప్రతి మారు మూల ప్రాంతానికి సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నాం. ఇందిరమ్మ ఇండ్లు ఉన్న గ్రామాలు, వార్డుల్లోనే ఓట్లు అడుగుతాం ఇందిరమ్మ పరిపాలన కాలంలో రాష్ట్రం లో 25 లక్షల ఎకరాల భూములను పేదవారికి పంపిణీ చేసామన్నారు.అంతకుముందు కేసముద్రం మండలంలోని నారాయణపురం గ్రామంలో రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ తెలంగాణ లోని ప్రతి మారు మూల ప్రాంతానికి సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఇందిరమ్మ ఇండ్లు ఉన్న గ్రామాలు , వార్డుల్లోనే ఓట్లు అడుగుతామన్నారు. ఈరోజు 780 మంది రైతులకు భూ ఆధార్ పట్టా పాస్ పుస్తకాలను పంపిణీ చేశామని నాలుగు రోజుల క్రితం తుంగతుర్తి లో 13 గ్రామాలకు చెందిన రైతులకు 3400 ఎకరాలకు పట్టాలను అందించాం భూభారతి తోనే ఇది సాధ్యమైందని రాష్ట్రంలో 125 సంవత్సరాల క్రితం చేసిన సర్వే మళ్లీ ఇప్పుడు చేస్తున్నామని ఈ సర్వే తో శాశ్వతంగా భూ సమస్యలు పరిష్కారం చేసి రాష్ట్రం లో కోటి మందిని కోటీశ్వరులు చేస్తామని అన్నారు.ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉంటుందని అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలో 1 కోటి 90 లక్షల వ్యయంతో నిర్మించిన 33/ 11, కె.వి. విద్యుత్ ఉప కేంద్రంను ప్రారంభించి ప్రాంగణంలో మొక్క నాటారు,మున్సిపల్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయలు ఇనుగుర్తి, దంతాలపల్లి, సిరోలు, నూతన భవనం నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, రాజ్య సభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ఎంపి పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే లు డాక్టర్ భూక్య మురళి నాయక్, కె.ఆర్ నాగరాజు , గండ్ర సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సత్యనారాయణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బానోతు సునీత, తదితరులు..

# అభివృద్ధి పేరుతో బోగస్ బిల్లులా..?

### ఎన్.కె.నగర్ పంచాయతీలో అక్రమాలపై పాలకవర్గ సభ్యుల ఫిర్యాదు
### సర్పంచ్, కార్యదర్శిపై ఆరోపణలు.. ఉన్నతస్థాయి విచారణకు డిమాండ్




**చుంచుపల్లి, ఆగస్టు 31 (భద్రాద్రిన్యూస్):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని ఎన్.కె.నగర్ గ్రామపంచాయతీలో అభివృద్ధి పనుల పేరుతో బోగస్ బిల్లులు సృష్టించి పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని పాలకవర్గ సభ్యులు ఆరోపించారు. ఈ మేరకు మండల ఎంపీడీవోకు వారు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. శ్రీ ప్రసాద్ టెంట్ హౌస్, సాయిరాం టెంట్ హౌస్, నవీన్ ఫ్యాన్సీ పేర్లతో ఉన్న పలు బిల్లులు ఒకే చేతిరాతతో ఉన్నాయని సభ్యులు ఆరోపించారు. కొన్ని బిల్లులపై పంచాయతీ పేరు, తేదీలు, దుకాణం స్టాంపులు తదితర వివరాలు సక్రమంగా లేవని పేర్కొన్నారు. అంతేకాకుండా అనేక బిల్లులపై పంచాయతీ కార్యదర్శి చేతిరాతే కనిపిస్తోందని ఫిర్యాదులో తెలిపారు. గ్రామసభల్లో కనీసం మంచినీరు కూడా అందించని పరిస్థితుల్లో టీ, స్నాక్స్ పేరుతో బిల్లులు ఎలా నమోదు చేశారో అర్థం కావడం లేదని పాలకవర్గ సభ్యులు ప్రశ్నించారు. అభివృద్ధి పనుల పేరుతో పంచాయతీ నిధులను కాజేయాలని చూడటం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీకి సంబంధించిన బిల్లులు, రికార్డులను వెంటనే స్వాధీనం చేసుకుని ఉన్నతస్థాయి అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని, ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత సర్పంచ్, కార్యదర్శిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పాలకవర్గ సభ్యులు డిమాండ్ చేశారు. అయితే, ఇవి పాలకవర్గ సభ్యులు అధికారులకు సమర్పించిన ఫిర్యాదులో చేసిన ఆరోపణలేనని, విచారణ అనంతరం వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

ఆదివాసీల రిజర్వేషన్ల పరిరక్షణకు భారీ మార్చ్

## తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.మైపతి అరుణ్ కుమార్ పిలుపుమేరకు వెంకటాపురంలో పోస్టర్ ఆవిష్కరణ

### ఎస్టీ నుండి లంబాడీలను తొలగించాలని, 5వ షెడ్యూల్ చట్టం చేయాలని డిమాండ్



**వెంకటాపురం: భద్రాద్రి న్యూస్ ఆగస్టు 31**
ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలం లో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.మైపతి అరుణ్ కుమార్ పిలుపు మేరకు ఆదివాసీ హక్కుల పోరాట సమితి వెంకటాపురం మండల అధ్యక్షుల తుర్స చంటి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి రాష్ట్ర వ్యాప్త ఐటీడీఏ కేంద్రాలలో భారీ "ఆదివాసి మార్చ్" కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం చేయాలని నేడు కరపత్రం పోస్టర్ ఆవిష్కరణ ములుగు జిల్లాలోని వెంకటాపురం మండల కేంద్రంలో చేయడం జరిగింది. సెప్టెంబర్ - 7 ఏటూరు నాగారం, సెప్టెంబర్ - 16 ఉట్నూర్, సెప్టెంబర్ - 21 భద్రాచలం, సెప్టెంబర్ - 28 మన్ననూరు ఐటీడీఏ కేంద్రాలలో ఆదివాసీ మార్చ్ ల నిర్వహణ చేయనున్నట్లు తుడుందెబ్బ తెలియజేయడం జరిగింది. అనంతరం డా.అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆదివాసీల మనుగడ దినదిన గండంగా మారిందని, ఎన్ని ర్యాలీలు బహిరంగ సభలు నిర్వహణ చేసిన ఈ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు. 50 ఏళ్లుగా ఆదివాసీల రిజర్వేషన్లను దోచుకుంటున్న లంబాడీలను ఎస్టీల నుండి తొలగించటం కోసం ప్రత్యేక కమిషన్ ను నియమించాలని, 5వ షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల్లో 29 శాఖల జీవోలను ట్రైబల్ అడ్వైజరీ కమిటీ (టాజ) తీర్మానం ద్వారా ప్రత్యేక చట్టం చేయాలని, ఐటీడీఏ ద్వారానే ఉద్యోగ భర్తీ ప్రక్రియ, ప్రమోషన్లు, బదిలీలు చేయాలని, కానిస్టేబుల్ ఉద్యోగాలలో 75 పర్సంట్ వాటా, ఏజెన్సీ జిల్లా ఏర్పాటు, పోడు భూములకు పట్టాలు, గిరి వికాస్ బోర్లు, గోదావరి నదిపై కట్టిన ప్రాజెక్టులలో తుపాకుల గూడెం, దేవాదుల, కాళేశ్వరం నుండి ఆదివాసీ ప్రాంత రైతులకు సాగు నీరు, దీూా, ఖుూా, దీూా, దేవపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ, సింగరేణిలలో ఆదివాసీల వాటా మరియు ఉద్యోగాల వాటా తదితర డిమాండ్లతో ఈ మార్చ్ ల నిర్వహణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ASU రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి, మహిళా అధ్యక్షులు వట్టం సుభద్ర, ములుగు జిల్లా అధ్యక్షులు నల్లబోయిన లక్ష్మనరావు,-ాఖ ములుగు జిల్లా అధ్యక్షులు కబాక లక్ష్మణ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, ఉపాధ్యక్షులు సోడే అనిల్ కుమార్, ఏటూరునాగారం డివిజన్ అధ్యక్షులు పోడెం శోభన్, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు పర్షిక గోపాల్, సీనియర్ నాయకులు పూనెం సాయి తదితరులు పాల్గొన్నారు.

# 1000 రోజులు గడిచినా.. హామీల జాడేది?

### 6 గ్యారంటీలు.. 420 హామీలు.. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మిగిలింది 'బాకీ కార్డు'నేనా?
### హామీల అమలుపై బీఆర్ఎస్ సమరశంఖం.. గ్రామగ్రామాన 'బాకీ కార్డు'తో ప్రజల్లోకి
### కేటీఆర్ పిలుపుతో మురుమూరులో ముఖ్య కార్యకర్తల సమావేశం.. హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని మండిపాటు





**వాజేడు, ఆగస్టు 31 (భద్రాద్రి న్యూస్):**
ఎన్నికల ముందు హామీల వర్షం.. అధికారంలోకి వచ్చిన తర్వాత అమలుకు మొహం చాటేయడమా? అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తవుతున్నా.. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలు, 420 హామీల్లో అనేక హామీలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ కాంగ్రెస్ పార్టీ 'బాకీ కార్డు'ను గ్రామగ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ఏడు రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా మురుమూరు గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు తీరుపై నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు కుర్సం రాంబాబు, మాజీ సర్పంచ్ పూసం నరేష్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ గౌరారపు కోటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ పాయం శంకర్ దయాళ్ తదితరులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విశ్వసించిన ప్రజలు ఆ పార్టీకి అధికారం అప్పగించారని తెలిపారు. అయితే అధికారంలోకి వచ్చిన అనంతరం హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. "ఎన్నికల ముందు హామీల హోరు.. అధికారంలోకి వచ్చాక అమలు ఊసే లేదు" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. ప్రజలను ఆకర్షించేలా భారీ హామీలు ఇచ్చి అధికారాన్ని చేపట్టిన ప్రభుత్వం.. ఇప్పుడు ఒక్కో హామీ అమలుపై తప్పించుకునే ధోరణి అవలంబిస్తోందని ఆరోపించారు. ఆరు గ్యారంటీలు.. 420 హామీలు.. ఏవి అమలయ్యాయి? ఏవి పెండింగ్‌లో ఉన్నాయి? అనే విషయాన్ని ప్రజల ముందుంచాల్సిన సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను లెక్కలతో సహా ప్రజలకు వివరించి, ప్రభుత్వాన్ని నిలదీయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామగ్రామాన లి'కాంగ్రెస్ బాకీ కార్డు'లిను ప్రజలకు అందిస్తూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తు చేయాలని సూచించారు. హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల తరఫున గళమెత్తాలని అన్నారు. ఏడు రోజుల నిరసన కార్యక్రమాలను విజయవంతం చేసి, హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి తీసుకురావాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

భద్రాద్రి న్యూస్
మంగళవారం 1, సెప్టెంబర్, 2026

# వేధింపులకు మరో బలి.. వివాహిత మృతి!

**మృతికి ముందు వీడియోలో సంచలన ఆరోపణలు.. బాధ్యులెవరైనా కఠినంగా శిక్షించాలి!**
**"నా భర్త, కుటుంబ సభ్యులకు ఎలాంటి సంబంధం లేదు.. వేధింపుల కారణంగానే ఈ నిర్ణయం" అంటూ రాజేశ్వరి ఆవేదన**
**చివరి వీడియో ఆధారంగా సమగ్ర దర్యాప్తు చేయాలి.. ఆడబిడ్డలపై వేధింపులకు అడ్డుకట్ట వేయాలని ప్రజల డిమాండ్**

**వాజేడు, ఆగస్టు 31 (భద్రాద్రి న్యూస్):**
రాష్ట్రంలో మహిళలు, యువతులపై వేధింపులు, ఆత్మహత్యల ఘటనలు ఆందోళన కలిగిస్తున్న వేళ మరో విషాద ఘటన చోటుచేసుకుంది. భద్రాద్రి ఏజెన్సీ ప్రాంతంలో కొందరు వ్యక్తుల వేధింపులు తాళలేక ఓ వివాహిత పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన కలకలం రేపుతోంది.
ములుగు జిల్లా వాజేడు మండలం అయ్యవారిపేట గ్రామానికి చెందిన కాట రాజేశ్వరి నాలుగు రోజుల క్రితం పురుగుల మందు తాగినట్లు స్థానికుల సమాచారం. విషయం గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను తొలుత ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ములుగు తరలించగా, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాజేశ్వరి మృతి చెందినట్లు సమాచారం.

**మృతికి ముందు వీడియో.. సంచలన ఆరోపణలు**

అయితే మృతి చెందడానికి ముందు రాజేశ్వరి చిత్రీకరించినట్లు చెబుతున్న ఓ వీడియో ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీసింది. తన భర్త వేరే కేసులో జైలుకు వెళ్లిన పరిస్థితిని కొందరు వ్యక్తులు ఆసరాగా తీసుకుని తనను వేధించారని ఆమె వీడియోలో ఆరోపించినట్లు తెలుస్తోంది.
"నిన్ను మేము చూసుకుంటాం.. మేము ఎక్కడికి పిలిస్తే అక్కడికి రావాలి" అంటూ తనను వెంటాడుతూ వేధింపులకు గురిచేశారని ఆమె ఆరోపించినట్లు సమాచారం. తాము చెప్పినట్లు వినకపోతే భర్త జైలు నుంచి వచ్చిన తర్వాత అతనికి అన్నీ చెబుతామని బెదిరించినట్లు కూడా ఆమె వీడియోలో పేర్కొన్నట్లు తెలుస్తోంది.
అంతేకాకుండా తన మృతికి తన భర్తకు, కుటుంబ సభ్యులకు ఎలాంటి సంబంధం లేదని, కొందరి వేధింపులు తాళలేకనే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వీడియోలో తెలిపినట్లు కుటుంబ సభ్యులు, స్థానికులు పేర్కొంటున్నారు.




**ఎస్పైకి వేడుకోలు.. నిజానిజాలు తేల్చాల్సిందే!**

తనను వేధించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాజేశ్వరి పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్‌ను కోరినట్లు సమాచారం. దీంతో ఈ వీడియోలో చేసిన ఆరోపణలు, ఆమె మృతి మధ్య ఉన్న సంబంధంపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేయాల్సిన అవసరం ఏర్పడింది.
వీడియో నిజమైనదేనా? అందులో పేర్కొన్న ఆరోపణలు వాస్తవమేనా? రాజేశ్వరిని ఎవరు వేధించారు? ఆమెపై ఎలాంటి ఒత్తిడి తీసుకువచ్చారు? అనే కోణాల్లో పోలీసులు సమగ్ర దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉంది.

**ఆడబిడ్డలకు రక్షణ ఎక్కడ?**

ఒక మహిళ తనకు ఎదురైన వేధింపులను చివరి క్షణాల్లో వీడియో ద్వారా చెప్పుకుని ప్రాణాలు కోల్పోయిందనే ఆరోపణలు రావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఆడబిడ్డలను వేధించి, బెదిరించి, వారి జీవితాలను నాశనం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
రాజేశ్వరి చివరి వీడియోను పోలీసులు అత్యంత కీలక ఆధారంగా పరిగణించి ప్రతి అంశాన్ని పరిశీలించాలి. ఆరోపణలు నిజమని దర్యాప్తులో తేలితే బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో ఎలాంటి వ్యక్తిపై ముందుగానే నేరం నిర్ధారించకుండా, పూర్తి ఆధారాలతో నిష్పక్షపాతంగా దర్యాప్తు జరపాలి.రాజేశ్వరి కుటుంబానికి న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో మరో ఆడబిడ్డ ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోకుండా వేధింపులకు అడ్డుకట్ట వేసి, మహిళల భద్రతకు కఠిన చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# అక్రమ పట్టాలపై చర్యలు తీసుకోవాలి

**– తమ భూమిని ఇతరుల పేర్లపై పట్టా చేశారని ఆరోపణ**
**– ప్రజావాణి లో అధికారులకు బాధితుల ఫిర్యాదు**




**భద్రాద్రి న్యూస్ ములుగు/మల్లంపల్లి**
– మల్లంపల్లి మండలం రామచంద్రాపురం శివారులోని సర్వే నంబర్ 3293లో తమ కుటుంబానికి చెందిన భూమిని తమకు తెలియకుండా ఇతరుల పేర్లపై అక్రమంగా పట్టా చేశారని ఆరోపిస్తూ భూమ స్వామి కుటుంబ సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేశారు.అక్రమంగా జరిగిన పట్టా మార్పిడులను రద్దు చేసి తమ భూమిని తమ పేర్లపై పట్టా చేయాలని కోరారు.ఫిర్యాదు వివరాల ప్రకారం.. బొల్లోనపల్లి గ్రామానికి చెందిన భూమ స్వామి తండ్రి భూమ లక్ష్మయ్య పేరున సర్వే నంబర్ 3293, ఖాతా నంబర్ 1517లో 2 ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపారు.ఈ భూమిని తమ కుటుంబం సాగు చేసుకుంటూ అనుభవిస్తున్నట్లు పేర్కొన్నారు.అయితే తమకు ఎలాంటి సమాచారం,అనుమతి లేకుండా భూమిలోని 1 ఎకరం 32 గుంటలను ఇతరుల పేర్లపై పట్టా మార్పిడి చేసినట్లు ఆరోపించారు.రామచంద్రాపురం గ్రామానికి చెందిన మార్త సదానందం,తండ్రి రాజయ్య తమ భూమిలోని 0.36 గుంటలను క్యాతం ప్రవళిక,భర్త రమేష్ పేర్లపై పట్టా చేయించినట్లు,మరో 0.36 గుంటలను ఓ మైనింగ్ పేరున పట్టా చేయించినట్లు ఫిర్యాదులో తెలిపారు.సదరు భూమిలో మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు.ఈ విషయంపై గ్రామ పెద్దల సమక్షంలో పలుమార్లు సమస్య పరిష్కారానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడమే కాకుండా తమను బెదిరిస్తున్నారని ఆరోపించారు.అధికారులు సమగ్ర విచారణ చేపట్టి భూమి రికార్డులను పరిశీలించి,అక్రమ పట్టాలను రద్దు చేసి తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.ఫిర్యాదు చేసిన వారిలో భూమ స్వామి,స్వరూప,జనార్దన్,చంద్రమౌళి, కవిత,ప్రవీణ్,పూల,సతీష్,మేఘ అర్జున్, సందీప్ ఉన్నారు.

# 43 ఏళ్ల సుదీర్ఘ సింగరేణి సేవకు ముగింపు

**హెడ్ ఓవర్‌మెన్‌గా పదవీ విరమణ చేసిన కోల గురుమూర్తి**
**కష్టపడి పనిచేసే తత్వం, నిజాయితీ, నిబద్ధతకు ప్రతీకగా సేవా ప్రస్థానం**




**కొత్తగూడెం సింగరేణి , ఆగస్టు 31 (భద్రాద్రిన్యూస్ ):**
సింగరేణి సంస్థలో 43 సంవత్సరాల సుదీర్ఘ సేవను విజయవంతంగా పూర్తి చేసుకుని హెడ్ ఓవర్‌మెన్‌గా పదవీ విరమణ చేసిన కోల గురుమూర్తికి పలువురు ఘనంగా పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.
కోల గురుమూర్తి 12-10-1982న బదిలీ వర్కర్‌గా తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. అంచెలంచెలుగా ఎదుగుతూ హెడ్ ఓవర్‌మెన్ స్థాయికి చేరుకుని, 31-08-2026న పదవీ విరమణ చేశారు. సింగరేణి సంస్థలో నాలుగు దశాబ్దాలకు పైగా ఆయన అందించిన సేవలు, కష్టపడి పనిచేసే తత్వం, నిజాయితీ, నిబద్ధత, అంకితభావానికి నిదర్శనంగా నిలిచాయని పలువురు పేర్కొన్నారు.
43 సంవత్సరాల ఉద్యోగ ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూనే వృత్తిపట్ల అంకితభావంతో విధులు నిర్వహించడంతో పాటు కుటుంబ బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వర్తించిన గురుమూర్తి సేవా ప్రయాణం సింగరేణి ఉద్యోగులకు స్ఫూర్తిదాయకమని అభినందించారు.
పదవీ విరమణ ఉద్యోగ జీవితానికి మాత్రమే విరామమని, జీవిత ప్రయాణానికి కాదని పేర్కొంటూ, ఇకపై ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో, ఆనందంగా, ప్రశాంతంగా కుటుంబ సభ్యులతో మరెన్నో సంతోషకరమైన సంవత్సరాలు గడపాలని ఆకాంక్షించారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలి




**డి.ఆర్. ఓ. వి. రవి కుమార్.**



**భద్రాద్రి న్యూస్ ములుగు**
ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డి.ఆర్. ఓ. వి. రవి కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ (ఐ డి ఓ సి) సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్. ఓ. వి. రవి కుమార్ ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 33 దరఖాస్తులు అందగా, వాటిలో భూ సమస్యలకు సంబంధించి 14, ఇందిరమ్మ ఇండ్లకు 04, పెన్షన్లకు 02, ఇతర శాఖలకు సంబంధించినవి 13 దరఖాస్తులు ఉన్నాయి. ఈ సందర్భంగా డి.ఆర్. ఓ. వి. రవి కుమార్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తుకు అధికారులు ప్రాధాన్యతనిస్తూ, నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

### ఆదివాసీ బిడ్డకు అండగా గోండ్వానా పరిషత్

### నిందితులను ఉరి తీయాలి

**వెంకటాపురం, భద్రాద్రి న్యూస్,ఆగస్టు 31:**



ఆదివాసీ ఆడబిడ్డకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతామని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి అన్నారు. నిందితులను ఉరి తీయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాపాలనలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఆదివాసీ మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 79 వసంతాలు పూర్తి చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన పేరు చెప్పుకుని పబ్బం గడుపుతోంది తప్ప, ఆదివాసీ మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. వాజేడు మండల కేంద్రంలో సోషల్ మీడియా వేదికగా ఆయన మాట్లాడుతూ.. ములకలపల్లి మండలం, చౌటుగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ బిడ్డ ఊయిక శిరీషపై అత్యాచారం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. 79 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఒక ఆదివాసీ మహిళకు స్వతంత్రంగా తిరిగే అవకాశం లేదన్నారు. ప్రజాపాలన అని పేరు చెప్పుకుంటున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్యకు తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. ఒక ఆదివాసీ మహిళపై అత్యాచారం జరిగితే, ఆదివాసీ ప్రజా ప్రతినిధులు ఇంతవరకు ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదని ప్రశ్నించారు. గతంలో ప్రియాంక రెడ్డి అనే మహిళపై అత్యాచారం చేసిన వారిపై పోలీస్ అధికారి సజ్జనార్ ఎలాగైతే ఎన్‌కౌంటర్ చేశారో, అలానే ఆదివాసీ బిడ్డపై అత్యాచారం చేసి చంపివేసిన షాన్ దుల్లా ఖాన్ అనే మానవ మృగాన్ని ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. వెంకటాపురం మండల కేంద్రంలో రేపు జరగబోయే నిరసన కార్యక్రమానికి ఆదివాసీ ప్రజలు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## శిరీష మృతికి కారణకులను కఠినంగా శిక్షించాలి




**చంద్రుగొండ/జూలూరుపాడు( భద్రాద్రి న్యూస్)ప్రతినిధి:**
ములకలపల్లి మండలానికి చెందిన ఊకే శిరీష మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని ఆదివాసీ సంఘాల జేఏసి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం చంద్రుగొండలో ఆదివాసీ సంఘాల ఆద్వర్యంలో శిరీష మృతికి సంతాపకంగా బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘాల బాధ్యులు మాట్లాడుతూ...... ములకలపల్లి మండలానికి చెందిన ఊకే శిరీష హైదరాబాద్లో నర్సుగా విధులు నిర్వహిస్తూ, అత్యంత దారుణంగా హత్యకు గురికావడం నేటి సభ్యసమాజానికి సిగ్గుచేటన్నారు. గిరిజన మహిళపై జరిగిన దాడిపై అన్నివర్గాల నాయకులు ఖండించాలన్నారు. ప్రభుత్వం జాప్యం చేయకుండా కారణకులను గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కేసులో పోలీసులు తీరు అనుమానస్పదంగా ఉందన్నారు. శిరీష మృతికి కారకులను అదుపులోకి తీసుకునేవరకు పోరాటాన్ని ఉదృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల జేఏసి నాయకులు, అన్ని పార్టీల నేతలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## జీవో నెంబర్ 99 వెంటనే రద్దుచేసి రోస్టర్ విధానం 20 లోపు

## రెండు రోస్టర్ పాయింట్లను మాలలకు కేటాయించాలి

### హనుమకొండ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు పనికల శ్రీనివాస్

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ కు సంబంధించి తీసుకొచ్చిన జీవో నెంబర్ 99 వెంటనే రద్దుచేసి రోస్టర్ విధానంలో 20 లోపు రెండు రోస్టర్ పాయింట్లను మాలలకు కేటాయించాలని గవర్నమెంట్ కు నిరసన తెలుపుతూ సోమవారం సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం లో పాల్గొన్న హనుమకొండ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు పనికల శ్రీనివాస్ అరెస్టయ్యారు. ఈ సందర్భంగా పనికల శ్రీనివాస్ మాట్లాడుతూ మాలలను అణిచివేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించి జరుగుతున్న అన్యాయాన్ని పరిశీలించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం సోమవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముట్టడి చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపుమేరకు తెలంగాణలోని 33 జిల్లాల నుండి సుమారుగా 600 మంది పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతి వారిని తెలంగాణ రాష్ట్ర పోలీసులు అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్ లో పెట్టి సొంత పుచీ కత్తిపై సాయంత్రం 6 గంటలకు విడుదల చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో హనంకొండ నుండి జాతీయ మాల మహానాడు రాష్ట్ర నాయకులు సంపతి రఘు, జాతీయ మాల మహానాడు హనుమకొండ జిల్లా గౌరవ సలహాదారుడు సాధు కుమార్ స్వామి, బండారి మహేందర్, మద్దెల సురేందర్, గరిగే రాజ్ కుమార్, వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు ఉసిల్ల ఉదయ్ తోపాటు ఇంకా 40 మంది మాల మహానాడు నాయకులు హాజరైనాయి . వెంటనే తమ సమస్యలు పరిష్కరించకపోతే రోస్టర్ విధానంలో జరుగుతున్న అన్యాయంపై మళ్లీ విజృంభిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రిని హెచ్చరించారు.

# గుణాత్మకమైన విద్యాసాధనకు కృషి చేయాలి





### పచ్చని వాతావరణంలో పాఠశాల

### ఎంఈఓ బెక్కంటి శ్రీనివాసరావు

**భద్రాద్రి న్యూస్ భద్రాచలం**

భద్రాచలం పట్టణంలో రంగనాయకుల గుట్టపై ఉన్న ప్రాథమిక పాఠశాల పచ్చని వాతావరణంలో భావి భారత పౌరులను తీర్చిదిద్దుతున్నారని భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. ఎవరైనా ఒక్కసారి ఈ పాఠశాల ఆవరణకు వచ్చారంటే అద్భుతమైన వాతావరణాన్ని వారు చవిచూడాల్సిందే అని బెక్కంటి అభిప్రాయం వ్యక్తం చేశారు. నిత్యం పిల్లలకు అందుబాటులో అనుభవజ్ఞులైన అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులచే కృత్యాధార బోధనోపకరణాల వినియోగము, విద్యార్థి కేంద్రం బోధనతో పాటు వసతులు ఎవరు ఊహించని విధంగా ఉన్నాయని కాబట్టి ఈ పాఠశాలలో చదవటం పిల్లలకు ఒక అదృష్టమని దానిని అర్థం చేసుకొని ఈ ప్రాంత తల్లిదండ్రులందరూ ఒక్కసారి ఈ పాఠశాలల సందర్శించి మీ పిల్లల్ని అందరిని ఈ పాఠశాలలో నమోదు చేయవలసిందిగా తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి విద్యార్థిలతో ముఖాముఖి నిర్వహించి అనంతరం విద్యార్థుల్లోని అంతర్గత సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. నేపథ్యంలో పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ మరింత ప్రతిష్టంగా అమలు చేసి గుణాత్మకమైన విద్యాసాధనకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా విద్యార్థులకు గ్రంథాలయ నిర్వహణ, ఆటలు అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఇది ఇలా ఉండగా పచ్చని పాఠశాల వాతావరణంలో చక్కని కిచెన్ గార్డెన్ నిర్వహణ నిర్వహణ పట్ల మండల విద్యాశాఖ అధికారి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి తో పాటు సిఆర్పి గోపికృష్ణ ఉపాధ్యాయులు కృష్ణ, విజయ్, స్వచ్ఛ మిత్ర సేవకులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రీ – సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

కలిసి మండల తాహసిల్దార్లు, సర్వేయర్లతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భూములకు సంబంధించి పాత రికార్డుల పైనే ఇప్పటికీ ఆధారపడి ఉన్నామని తెలిపారు. ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టంను తీసుకువచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని , భూ సమస్యల శాశ్వత పరిష్కారంలో భాగంగా రీ–సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ సర్వే అండ్ బౌండరీ చట్టం ప్రకారం రీ – సర్వే నిర్వహించడం జరుగుతుందని, చట్టం గురించి అవగాహన కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో అమలు చేయాలని తాహసిల్దార్లను ఆదేశించారు ఎనిమిది నియంత్రణ దశలలో ఈ సర్వే జరుగుతుందని, చట్టబద్ధత, సంబంధిత అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి తాహాసిల్దార్, సర్వేయర్ల నుంచి ఇప్పటివరకు సర్వే జరిగిన వివరాలను నివేదిక అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి వాటిని త్వరితగతిన చర్యలు చేపట్టాలని తహసీల్దార్ లను ఆదేశించారు. గ్రామసభల ద్వారా పట్టదారులకు సమాచారం అందించాలని, మొదట గ్రామసభ నిర్వహించి సంబంధిత ప్రజలకు సమాచారం అందించి గ్రామ సరిహద్దును నిర్ణయించాలని, గ్రామ కంఠం, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, అటవీ సంబంధిత భూములను సాధారణ సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, జి.పి.ఓ.ల ఆధ్వర్యంలో గుర్తించాలని తెలిపారు.

తదుపరి సర్వే బృందంతో పాటు రెవెన్యూ బృందాలు ఏర్పాటు చేసి సర్వే నిర్వహించడం, సర్వే సమయంలో ఖచ్చితంగా ఫీల్డ్ రిజిస్టర్ నిర్వహించాలని, తద్వారా క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కరణ సులభతరం అవుతుందని తెలిపారు. ప్రతి బృందం లక్ష్యానికి అనుగుణంగా సర్వే పనులను పూర్తి చేయాలని, అవసరమైన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. సర్వే, కో– రిలేషన్ స్టేట్‌మెంట్ తయారీతో పాటు నోటీసుల జారీ ప్రక్రియను ఏకకాలంలో చేపట్టాలని, రైతులకు నోటీసులు సకాలంలో అందజేయాలని, రీ – సర్వే ప్రక్రియపై రైతులలో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.

గ్రామాల హద్దుల నిర్ధారణకు సంబంధించిన సమాచారం సర్పంచులు, రైతులకు అందించాలని, రీ – సర్వే ప్రక్రియలో ప్రజల సహకారం తీసుకుని పారదర్శకంగా పనులను పూర్తి చేయాలని తెలిపారు. రీ – సర్వేకు సంబంధించి ఫారాలు అందుబాటులో ఉన్నాయని, నిబంధనల ప్రకారం సక్రమంగా పూర్తి చేసి రికార్డులను సిద్ధం చేయాలని సూచించారు. రీ–సర్వే పనులపై తహసిల్దార్లు ప్రత్యేక చొరవ చూపి క్షేత్రస్థాయిలో పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.

జి.పి.ఓ.లు భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను సక్రమంగా సిద్ధం చేసి, రీ – సర్వేకు అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్ సమయంలో తహసిల్దార్ కార్యాలయాలలో సీలింగ్ డిక్లరేషన్‌ను పరిశీలించి, నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు.

అదేవిధంగా భూభారతి దరఖాస్తులలో భూమి విస్తీర్ణానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డులతో సరిపోల్చిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టాలని తహసీల్దార్ లకు సూచనలు



చేశారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణీ దరఖాస్తుల వంద శాతం పరిష్కరాం అయ్యేలా పనిచేయాలని ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఆ దిశగా మండల ఎంపీడీవోలు సహకారంతో తాహసిల్దార్లు పనిచేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్నీ మండల తహసిల్దార్లు,సర్వేయర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం : జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి జిల్లాలోని 22 మండలాల ఎంపీడీవోలతో సోమవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అంకిత్ ఇందిరమ్మ గృహాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు, నిలిచిపోయిన నిర్మాణాలు, స్లాబ్ దశలోనే ఆగిన నిర్మాణాలపై ఎంపీడీవోల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని, ఎటువంటి సాంకేతిక సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీ.ఈ.వో నాగలక్ష్మి,డీ.పీ.ఓ అనూష, హౌసింగ్ పీడీ సవయ్ రామ్, వివిధ మండలాల ఎంపీడీవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం : జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి జిల్లాలోని 22 మండలాల ఎంపీడీవోలతో సోమవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అంకిత్ ఇందిరమ్మ గృహాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు, నిలిచిపోయిన నిర్మాణాలు, స్లాబ్ దశలోనే ఆగిన నిర్మాణాలపై ఎంపీడీవోల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని, ఎటువంటి సాంకేతిక సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీ.ఈ.వో నాగలక్ష్మి,డీ.పీ.ఓ అనూష, హౌసింగ్ పీడీ సవయ్ రామ్, వివిధ మండలాల ఎంపీడీవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్య పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

**ఆరు గ్యారెంటీలు.. 420 హామీల అమలు ఎక్కడ?: బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప రాంబాబు**

**సెప్టెంబర్2 వ తేదీ నుంచి 8 వ తేదీ వరకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు.**

**వెంకటాపురం: భద్రాద్రి న్యూస్ ఆగస్టు 31**



కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి, ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పిలుపు మేరకు వెంకటాపురం మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మండల సీనియర్ నాయకులు గౌడవర్తి నర్సింహమూర్తి ఆదేశాల మేరకు మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు గంప రాంబాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గంప రాంబాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలను మండలంలోని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన తీరును ప్రజలకు వివరించి, ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వంపై పోరాటం చేయాలని కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఌమండలంలోని ప్రతి గ్రామంలో నిరసన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి, ప్రజా సమస్యలు మరియు ప్రభుత్వ హామీల అమలుపై ప్రజల తరపున ప్రశ్నిస్తూ ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వెంకటాపురం మండల నాయకులు గెడ్డం వివేక్, మంచర్ల నాగేశ్వరరావు, బట్ట నాగేందర్, పొనగంటి కృష్ణారావు, డెక్క శేఖర్, భాడిశా మల్లయ్య, కారం రాజుతో పాటు సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ములుగు జిల్లా సంక్షేమ భవనంలో సంచార జాతుల విమోచన దినోత్సవం



**భద్రాద్రి న్యూస్ ములుగు**

ములుగు జిల్లా సంక్షేమ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంచార జాతుల విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి. రామ్మోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి. రామ్మోహన్ మాట్లాడుతూ, సంచార జాతులు మరియు విముక్త జాతుల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. సంచార జాతుల ప్రజలు తమ పిల్లలను తప్పనిసరిగా విద్యావంతులను చేసి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, గౌరవం మరియు హక్కులు లభించేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంచార జాతుల జిల్లా అధ్యక్షుడు బాణాలహౌరాజుకుమార్, పూసల సంఘం జిల్లా అధ్యక్షుడు ముదురుకోళ్ల సదానందం, వీరభద్రీయ కుల సంఘం ములుగు మండల అధ్యక్షుడు బాణాల శంకర్, వీరభద్రీయ కుల సంఘం ములుగు మండల ప్రధాన కార్యదర్శి బాణాల నరేష్, వడ్డెర కుల సంఘం శ్రీను, గంగిరెద్దుల కుల సంఘం బిక్షపతి, పంబాల కుల సంఘం సభ్యులు దేవేందర్ మరియు హౌబీసీ వెల్ఫేర్ శాఖ ఉద్యోగులు మొగిలి, సరిత, మానస, హౌప్రతాప్ , రత్నాకర్, కుమారస్వామి, హౌ నాలుగవ తరగతి ఉద్యోగులు మరియు విలేకరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో నిబద్ధతకు ఘన సన్మానం

**పదవీ విరమణ పొందిన ముగ్గురు ఏఎస్ఐలకు ఎస్పీ రోహిత్ రాజు సత్కారం**

**కొత్తగూడెం, ఆగస్టు 31(భద్రాద్రిన్యూస్) :**



పోలీసు శాఖలో సుదీర్ఘకాలం నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు విశిష్ట సేవలందించిన ముగ్గురు పోలీసు అధికారులు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించారు. పోలీసు శాఖలో 37 సంవత్సరాల పాటు సేవలందించిన ఏఎస్ఐలు పసునూరి నాగరాజు, షేక్ మహబూబ్ అలీ, చాచు వెంకటేశ్వర్లు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు వారికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన అధికారులు తమ సుదీర్ఘ పోలీసు సేవా అనుభవాలను, విధి నిర్వహణలో ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రతిరోజూ వ్యాయామం, యోగా, ధ్యానం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను కొనసాగించాలని సూచించారు. పదవీ విరమణ పొందిన అధికారులు, వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే ప్రభుత్వం నుంచి రావాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలు సకాలంలో అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్య నాయక్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ ఇ. శ్రీనివాస్, ఆర్ఐ కృష్ణారావు, పోలీసు అధికారుల సంఘం సభ్యులు, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పునెం సరోజకు కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పదవి

**రేణుక అక్షర మహిళా మండలి హర్షం..**

**టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌కు కృతజ్ఞతలు**

**మణుగూరు, ఆగస్ట్ 31 (భద్రాద్రిన్యూస్ ):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీలో పునెం సరోజకు కార్యదర్శిగా పదవి లభించడంపై రేణుకా అక్షర మహిళా మండలి హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్‌కుమార్ గౌడ్ ఆగస్టు 26న ఉత్తర్వులు జారీ చేశారు. రేణుకా అక్షర మహిళా మండలి అధ్యక్షురాలిగా మహిళా సమస్యల పరిష్కారానికి, మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న పునెం సరోజకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలో కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల మండలి సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఆమెకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తారని వారు ఆకాంక్షించారు. పునెం సరోజ సేవలను గుర్తించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా అవకాశం కల్పించిన టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్‌కుమార్ గౌడ్‌కు రేణుకా అక్షర మహిళా మండలి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పునెం సరోజకు అభినందనలు తెలియజేస్తూ, ఆమె పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.

# మైనారిటీ విద్యార్థులకు ఉచిత గ్రూప్ కోచింగ్

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 31 (భద్రాద్రిన్యూస్):**

తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ అండ్ కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ హైదరాబాద్, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనారిటీ అభ్యర్థులకు టి.జి.పి.ఎస్.సి గ్రూప్--1, 2, 3, 4 పరీక్షలకు ఉచిత ఫౌండేషన్ కోచింగ్ అందించనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి పి. విజయలక్ష్మి తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, జైనులు, పార్సీలు, బౌద్ధులు (బి.పి.ఎల్ కేటగిరీ)కు చెందిన గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ ఉచిత కోచింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మొత్తం 100 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యమైన తేదీలు: దరఖాస్తుల స్వీకరణ 01.09.2026 నుంచి ప్రారంభమై 14.09.2026 వరకు కొనసాగుతుంది. తరగతులు 15.09.2026 నుంచి ప్రారంభమవుతాయి. అర్హత: గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలి. కావలసిన పత్రాలు: ఒరిజినల్ విద్యా ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, ఒక పాస్‌పోర్ట్ సైజు ఫొటో. కోచింగ్ వేదిక: తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్, ఇందిరా ప్రియదర్శిని కళాశాల,ఎం.ఎ.ఎం క్యాంపస్, నాంపల్లి, హైదరాబాద్--500012. మరిన్ని వివరాల కోసం 040-23236112, 9059050062 ఫోన్ నంబర్లను లేదా directormsccctelangana@gmail.com ఇమెయిల్‌ను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. జిల్లాలోని అర్హులైన మైనారిటీ యువతీ



యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోటీ పరీక్షల్లో విజయాన్ని సాధించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి పి. విజయలక్ష్మి ఒక ప్రకటనలో కోరారు.

# సాయి శ్రీజిత్ సత్తాతో త్రివేణికి స్వర్ణ కాంతులు

**-రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ప్రథమ స్థానం**

**ఖమ్మం ప్రతినిధి , ఆగస్టు 31( భద్రాద్రిన్యూస్):**



జాతీయ క్రీడా దినోత్సవం--2026 పురస్కరించుకుని నిర్వహించిన " ఏస్ ప్రో ఇన్విటేషనల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్"లో త్రివేణి పాఠశాల విద్యార్థి కె. సాయి శ్రీజిత్ అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. బంగారు పతకం సాధించి పాఠశాల కీర్తిని ఇనుమడింపజేశాడు. ఈ పోటీలను లసానియాస్ రోలర్ స్కేటింగ్ అకాడమీ, ఛాంపియన్స్ స్కేటింగ్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డా. వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడలకు కూడా త్రివేణి విద్యాసంస్థల్లో సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రతిష్ఠాత్మక రోలర్ స్కేటింగ్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించడం గర్వకారణమని, సాయి శ్రీజిత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ శ్రీ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదలతో క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. సాయి శ్రీజిత్ విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలసిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా,క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ -ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ-విద్యార్థులు సాయి శ్రీజిత్‌ను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

**ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి**
**ప్రజలకు చేరువగా ప్రజావాణి..అందులో భాగంగా మండలాల్లోనూ నిర్వహణ**

**భద్రాద్రి కొత్తగూడెం ,ఆగస్ట్ 31 (భద్రాద్రిన్యూస్):**

ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డీ.ఆర్.వో పద్మావతి,హౌసింగ్ పీడీ సవయ్ రామ్ తో కలసి స్వీకరించారు. భూ సంబంధిత వివాదాలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి, పెన్షన్లు, గృహాలు, మౌలిక వసతులు, సామాజిక భద్రత తదితర సమస్యలను ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం ప్రభుత్వం కల్పించిన ముఖ్యమైన వేదిక అని అన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు.

ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి ఎలాంటి అవకాశం ఉండకూడదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖలకు వెంటనే పంపించాలని సూచించారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, క్లిష్టమైన సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

శాఖల మధ్య సమన్వయంతో ప్రజల సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి వినతిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ, పరిష్కార స్థితిని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా స్పందించి, ప్రభుత్వ సేవలను



అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందించాలని తెలిపారు.

జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని ప్రతీ మండల ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజాసమస్యల పరిష్కరానికి ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలోనే ప్రజలు తమ సమస్యలు, వినతులను మండల ఎంపీడీఓ ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందే అవకాశం ఉందన్నారు. ప్రజలందరు తమకు సమీపంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రజలు తమ వినతులతో పాటు సమస్యకు సంబంధించిన అవసరమైన ఆధార పత్రాలను సమర్పిస్తే పరిష్కారం మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించేందుకు ప్రతి అధికారి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు కొన్ని**

దమ్మపేట పేట మండలం పట్వారి గూడెం గ్రామానికి చెందిన నడ్డి రాములుతమ గ్రామంలో సర్వే నంబర్ 673 లో 0:30 కుంట్ల వ్యవసాయ భూమి ఉన్నదని అట్టి భూమికి పట్టాదారు పాసుపుస్తకం కొరకు దరఖాస్తు చేసుకున్నారు. ఇంతవరకు మంజూరు కాలేదని వారి భూమికి పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం కొత్తగూడెం ఆర్డిఓ కు ఎండార్స్ చేశారు.

అన్నపురెడ్డిపల్లి మండలానికి చెందిన భూక్య నీలావతి పదో తరగతి వరకు చదువుకొని ఉన్నానని, సరైన ఉపాధి లేక కుటుంబ పోషణ భారంగా ఉన్నదని తెలిపారు. అన్నపురెడ్డిపల్లి కేజీబీవీ గురుకుల హాస్టల్ లో ఏదైనా



ఉపాధి కల్పించగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి జిల్లా విద్యాశాఖ అధికారి ఎండార్స్ చేశారు.

పాల్వంచ మండలం పాలకోయ తండా, మంచి కంటి నగర్ చెందిన గ్రామస్తులు మా గ్రామంలో స్మశాన వాటిక లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. మంచి కంటి నగర్ శివారు పరిధిలో సర్వేనెంబర్ 444 లో ప్రభుత్వ స్థలములో ఐదు కుంటలు స్థలం కేటాయించి మా గ్రామ ప్రజల కోసం స్మశాన వాటిక ఏర్పాటు చేయగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఈ -సెక్షన్ కు ఎండార్స్ చేశారు.

జూలూరుపాడు మండలం కరివారి గూడెం గ్రామానికి చెందిన బోడ అనిల్ తమ గ్రామ రెవెన్యూ పరిధిలో తన తండ్రి పేరు మీద ఉన్న 1-10 గుంటల వ్యవసాయ భూమి ఉన్నదని తెలిపారు. రికార్డులో వేరొకరి పేరు మీద భూమి నమోదు అయి రైతుబంధు వస్తున్నదని, కావున ఈ భూమిని సర్వే చేసి తన తండ్రి గారి పేరు మీద పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జూలూరుపాడు తాహసిల్దార్ ఎండార్స్ చేశారు.

పినపాక మండలం జగ్గారం గ్రామానికి చెందిన పండ సురేష్ బాబు తన కుమారునికి గుండాల గురుకులంలో సీటు వచ్చినదని తమ ప్రాంతం నుండి గుండాల చాలా దూరం అవ్వడం వలన వెళ్లి రావడం ఇబ్బంది అవుతున్నదని కావున తమ ప్రాంత పరిధిలో ఉండే గురుకులంలో సీటు ఇప్పించగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఆర్. సి. ఓ కు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాచలంలో అదనపు సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలి





**హైకోర్టు న్యాయమూర్తులకు భద్రాచలం బార్ అసోసియేషన్ వినతి**

**భద్రాచలం, ఆగస్ట్ 31 (భద్రాద్రిన్యూస్ ):**

భద్రాచలం ప్రాంత న్యాయవాదులు, కక్షిదారులు, ప్రజల న్యాయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని భద్రాచలంలో అదనపు సెషన్స్ కోర్టు / అసిస్టెంట్ సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గౌరవ న్యాయమూర్తులకు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జె. శ్రీనివాసరావు కి, తెలంగాణ హైకోర్టు బీమపాక నగేష్ , జస్టిస్ ఖాజా శరత్ కు భద్రాచలం బార్ అసోసియేషన్ తరఫున వినతి పత్రం అందజేశారు. భద్రాచలం మరియు మణుగూరు పోలీస్ సబ్-డివిజన్లకు సంబంధించిన 600కు పైగా సెషన్స్ ట్రయల్ కేసులు వివిధ సెషన్స్ కోర్టుల్లో విచారణకు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని న్యాయమూర్తుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసుల విచారణ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో న్యాయవాదులు, కక్షిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా గిరిజన ప్రాంతాలకు చెందిన ప్రజలు న్యాయం పొందేందుకు ప్రయాణం, సమయం, ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ప్రజలకు న్యాయం మరింత చేరువగా, సత్వరంగా, సమర్థవంతంగా అందేలా భద్రాచలంలో అదనపు సెషన్స్ కోర్టు లేదా అసిస్టెంట్ సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా సెషన్స్ కోర్టును భద్రాచలంలో ఏర్పాటు చేసి, భద్రాచలాన్ని ప్రధాన కేంద్రంగా నిర్ణయించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కోర్టు ప్రాంగణంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి భద్రాచలం కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కూడా బార్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ముఖ్యంగా న్యాయవాదుల హాలులో ఏసీలు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి, పరిశుభ్రమైన క్యాంటీన్, జిరాక్స్ సదుపాయం తదితర అవసరమైన వసతులు కల్పించేందుకు పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. భద్రాచలం ప్రాంతానికి ఉన్న ఆధ్యాత్మిక, చారిత్రక, భౌగోళిక మరియు గిరిజన ప్రాధాన్యతను, అలాగే రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1), ఐదవ షెడ్యూల్ పరిధిలోని ప్రత్యేక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ఈ ప్రాంతంలో న్యాయవ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని గౌరవ న్యాయమూర్తుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూడాలి శ్రీనివాసన్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, హైకోర్టు న్యాయవాదులు పీవీ కృష్ణమాచారి, సీనియర్ న్యాయవాది పోకల మోహన్ కృష్ణ, ముత్యాల ప్రవీణ్, బి. రామకృష్ణ, వలవల సురేష్ కుమార్, ఏ. రజని, దన్నాన తరుణ్ నాయుడు, హైమావతి, హైకోర్టు మాజీ వైస్ ప్రెసిడెంట్ కళ్యాణ్, మాజీ జీపీ ఎం. రాము తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 31 (భద్రాద్రిన్యూస్ ):-**

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

ఉద్యోగ విరమణ పొందిన వారు:వి. సుధాకర్ రెడ్డి,కె. రాయప్ప,వి. రామరావు,ఎం. శ్రీనివాసరావు , అబ్దుల్ రహెమాన్ , అహ్మద్ ,కె. సత్యం ,బి. సుందర్ రావు, .వెంకటేశ్వర్లు, (హోంగార్డ్ ) కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఆర్ ఐ లు కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు హేమనాధ్, హోంగార్డు సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక శ్రీను, జాతీయ ఉపాధ్యక్షులు . వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భద్రాద్రి న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం 1, సెప్టెంబర్, 2026

# గిరిజన బిడ్డ శిరీషకు న్యాయం చేయాలి

**అంబేద్కర్ సెంటర్ నుంచి బ్రిడ్జి సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ**
**MLA తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు**
**తుక్కుగూడలో మృతి చెందిన గిరిజన బిడ్డ శిరీషకు న్యాయం చేయాలని డిమాండ్**




**భద్రాచలం: భద్రాద్రి న్యూస్ ఆగస్టు 31,**

హైదరాబాద్ తోక్కుగూడలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన గిరిజన బిడ్డ ఊయిక శిరీషకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నుంచి బ్రిడ్జి సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, వివిధ పార్టీల నాయకులు, ు‍ఖీ× నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "శిరీషకు న్యాయం చేయాలి, నిజాలు నిగ్గు తేల్చాలి" అంటూ నినాదాలు చేశారు.

# జపాన్ కి ఎంపికైన భద్రాద్రి టీచర్

**దుమ్ముగూడెం పెద్దపాడు SGT మల్లా మోహన్ కుమార్ – సెప్టెంబర్ 5 నుంచి 12 వరకు జపాన్ విద్యా పర్యటనకు ఎంపిక**
**ఢిల్లీ CCRT, నేషనల్ ఆర్ట్ అవార్డ్స్ లో పాల్గొని జాతీయ గుర్తింపు – MLA తెల్లం వెంకట్రావు అభినందన**



**దుమ్ముగూడెం భద్రాద్రి న్యూస్ ఆగస్టు 31**

భద్రాద్రి జిల్లాకు గర్వకారణంగా భద్రాచలం నియోజకవర్గ ఉపాధ్యాయుడు జపాన్ అంతర్జాతీయ విద్యా పర్యటనకు ఎంపికయ్యారు.దుమ్ముగూడెం మండలం పెద్దపాడు ఎంపీపీఎస్ పాఠశాల ూ+్ఱ మల్లా మోహన్ కుమార్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటర్నేషనల్ ఎడ్యుకేషనల్ ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్ కింద జపాన్ పర్యటనకు ఎంపికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 97 మందిని ఎంపిక చేయగా భద్రాద్రి జిల్లా నుంచి ప్రాథమిక కేటగిరీలో ఈయన ఎంపిక కావడం విశేషం. సెప్టెంబర్ 5 నుంచి 12 వరకు 40 మంది బృందంతో జపాన్ వెళ్లనున్నారు. 2025–26 లో ఈయన ఢిల్లీ CCRT లో తోలుబొమ్మల కళపై శిక్షణ, 64వ నేషనల్ ఆర్ట్ అవార్డ్స్ లో రాష్ట్రపతి కార్యక్రమంలో పాల్గొనడం, ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ కల్చరల్ ప్రోగ్రామ్ లో తెలంగాణ తరఫున పాల్గొని సర్టిఫికెట్లు సాధించారు. ఈ సందర్భంగా భద్రాచలం మీూ డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచలం క్యాంప్ కార్యాలయంలో మల్లా మోహన్ కుమార్ ను శాలువాతో సత్కరించి అభినందించారు.

# విజయవంతమైన చిత్ర కళా ప్రదర్శన



హనుమకొండకు చెందిన సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా జూలై నెలలో ప్రారంభించి 14 రోజుల పాటు 7 ప్రత్యేక అంశాల పైన జాతీయ స్థాయిలో కళా యజ్ఞ పేరుతో ఆర్ట్ నిర్వహించగా, దేశం నలుమూలల నుంచి 50 కి పైగా ఆర్టిస్టులు పాల్గొని 350 కి పైగా చిత్రాలు వేయగా వాటిల్లో నుండి ప్రతి ఒక్కరికి సంబంధించిన ఒక ఉత్తమ చిత్రాన్ని ఎంపిక చేసి, వాటితో ఆదివారం అనగా ది 30 08 2026 న హైదరాబాద్ లోని ఫైన్ ఆర్ట్స్ కళాశాల నెహ్రూ ఆర్ట్ గ్యాలరీ లో చిత్ర కళా ప్రదర్శన ఏర్పాటు చేయగా బి సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ప్రారంభోత్సవం చేశారు. ప్రముఖ సినిమా దర్శకులు శివ నాగేశ్వర రావు, ప్రముఖ రచయిత బ్రీం ఆర్టిస్టులకు సన్మానం చేయడం తో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ డాక్టర్ సాగంటి మంజుల తో పాటు.. ప్రముఖ చిత్రకారులు దాకోజు శివప్రసాద్, చిత్ర, జయశ్రీ, ప్రభాకర్, చిప్పకుర్తి శ్రీనివాస్, దార్ల నాగేశ్వర రావు, దుర్గారావు , 50 ప్లస్ పైగా పాల్గొన్న చిత్రకారులు, వందల మంది చిత్ర కళా ప్రియులు పాల్గొన్నారు...

# సర్వజ్ఞ పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**మాతృభాష పరిరక్షణతో పాటు క్రీడల్లోనూ రాణించాలి: ఛైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్**



ఖమ్మం ప్రతినిధి, ఆగస్ట్ 31( భద్రాద్రిన్యూస్) :– సర్వజ్ఞ పాఠశాల ప్రాంగణంలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలుగు వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవాన్ని, భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ ఉమ్మడి వేడుకలకు పాఠశాల ఛైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, డైరెక్టర్ కె. నీలిమ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం గిడుగు రామ్మూర్తి పంతులు, మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ.. "మన మాతృభాష అయిన తెలుగును పరిరక్షించుకోవడం, దాని గొప్పతనాన్ని తర్వాతి తరాలకు అందించడం మనందరి బాధ్యత. అదే సమయంలో శారీరక దృఢత్వానికి, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి. విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలి" అని పిలుపునిచ్చారు. పాఠశాల డైరెక్టర్ కె. నీలిమ మాట్లాడుతూ.. "భాష సంస్కృతికి ప్రతీక అయితే, క్రీడలు క్రమశిక్షణకు, జట్టు భావనకు ప్రతీకలు. సర్వజ్ఞ పాఠశాలలో విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి ప్రాధాన్యత ఇస్తూ, మాతృభాషా ప్రాముఖ్యతను, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నాం" అని తెలిపారు.




**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

వేడుకల్లో భాగంగా విద్యార్థులు తెలుగు భాషా విశిష్టతను తెలియజేసే నాటికలు, పద్యపఠనం, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థుల ప్రదర్శనల్లో తెలుగు భాష గొప్పతనం, మాతృభాష ప్రాధాన్యత ప్రతిబింబించింది. అదేవిధంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో విజేతలకు పాఠశాల ఛైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, డైరెక్టర్ కె. నీలిమ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థులలో చదువుతో పాటు భాషా పరిజ్ఞానం, సాంస్కృతిక విలువలు, క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందించడమే లక్ష్యంగా పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ప్రగళ్లపల్లి లిఫ్ట్ కు నిధులు కేటాయించాలి

**తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా – ప్రగళ్లపల్లి లిఫ్ట్ కు నిధులు ఇవ్వాలని డిమాండ్**
**భద్రాచలం నుండి వెంకటాపురం వరకు పాడైన రహదారిని మరమ్మతు చేయాలి – సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య**




దుమ్ముగూడెం భద్రాద్రి న్యూస్ ఆగస్టు 31 దుమ్ముగూడెం మండలంలోని స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ ప్రగళ్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు తక్షణమే నిధులు కేటాయించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పూర్తయితే మండలంలోని సుమారు 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇతర ప్రాంతాలకు నీటిని తరలిస్తున్న ప్రభుత్వం దుమ్ముగూడెం రైతుల సాగునీటి సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు.

భద్రాచలం నుండి వెంకటాపురం వరకు పాడైన ప్రధాన రహదారికి నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలి. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని, అసైన్డ్ భూములు సాగు చేస్తున్న రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2006 అటవీ హక్కుల గుర్తింపు చట్టం ప్రకారం ఆదివాసీలకు హక్కు పత్రాలు అందించాలని, అటవీ అధికారుల వేధింపులు నిలిపివేయాలని కోరారు. మండలంలో తాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని, సమస్యలను పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కారం పుల్లయ్య హెచ్చరించారు.

కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య అధ్యక్షత వహించగా, జిల్లా కమిటీ సభ్యురాలు కోర్స చిలకమ్మ, సరియం కోటేశ్వరరావు, యలమంచి శ్రీను, బొల్లి సత్యనారాయణ, కొమరం చంటి, మహమ్మద్ బేగ్, కాకా కృష్ణ, సరియం రాజమ్మ, పెద్ది చిన్నక్క, కొమరం శాంత, కోర్స లింగరాజు, సోడి శ్రీనివాసరావు, కటోజ్ గోవర్ధన్, కల్లూరి లక్ష్మయ్య, పాయం హరిబాబు, కల్లూరి శ్రీను, సరియం నాగేశ్వరరావు, సుబ్బారావు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ప్రముఖ వాస్కులర్ సర్జన్ డా. జ్ఞానేంద్ర రెడ్డి సేవలు

**సెప్టెంబర్ 2న కూరపాటి, స్వాతి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో అందుబాటులో**

**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 31 (భద్రాద్రిన్యూస్):**

హైదరాబాద్ హైటెక్ సిటీలోని మెడికవర్ హాస్పిటల్స్‌కు చెందిన కన్సల్టెంట్ వాస్కులర్ అండ్ ఎండోవాస్కులర్ సర్జన్ డా. జ్ఞానేంద్ర రెడ్డి ఎద్దుల సెప్టెంబర్ 2వ తేదీన ఖమ్మంలో వైద్య సేవలు అందించనున్నారు. ఖమ్మం వైరా రోడ్డులోని శ్రీ కూరపాటి చిల్డ్రన్ ఏ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, నెహ్రూ నగర్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎదురుగా ఉన్న స్వాతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు డా. జ్ఞానేంద్ర రెడ్డి అందుబాటులో ఉంటారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.



వెరికోస్ వెయిన్స్, డయాబెటిక్ ఫుట్ అల్సర్స్, గ్యాంగ్రీన్, బోధకాలు, ఆకస్మికంగా తగ్గిన రక్త ప్రసరణ, కరోటిడ్ వ్యాధులు, వాస్కులర్ మాల్‌ఫార్మేషన్స్, ప్రమాదాల్లో దెబ్బతిన్న రక్తనాళాలు, డీప్ వెయిన్ థ్రాంబోసిస్ (డివిటి), కిడ్నీ రోగులకు డయాలసిస్ ఏవీ ఫిస్టులా, అయోటిక్ ఎన్యూరిజమ్ తదితర వాస్కులర్ సంబంధిత సమస్యలకు ఆయన కన్సల్టేషన్ అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వెరికోస్ వెయిన్స్, డయాబెటిక్ ఫుట్ అల్సర్ వంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ముందస్తు సంప్రదింపులు, అపాయింట్‌మెంట్ వివరాల కోసం సంబంధిత ఆస్పత్రులను సంప్రదించాలని సూచించారు.

భద్రాద్రి న్యూస్
మంగళవారం 1, సెప్టెంబర్, 2026

# తెల్లం కల్లోలం

## - కాంగ్రెస్ కకావికలం





**భద్రాచలం ఎమ్మెల్యే చుట్టూ అవినీతి కోటరీ ... క్రమం తప్పకుండా ఆయన అనుచరగణం చేస్తున్న అరాచక చర్యలు అధికార కాంగ్రెస్ పార్టీకి నష్టం చేకూర్చడమే కాకుండా తెల్లం వెంకట్రావు తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్యే చుట్టూ ఒక దోపిడీ ముఠా తయారై సాగిస్తున్న కలెక్షన్ల వేట ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తూ ఉండడంతో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ నియోజకవర్గ వ్యాప్తంగా పడిపోతుంది. ఎమ్మెల్యే అనుచరులతో పాటు తెల్లం తీరుపై కూడా అనేక విమర్శలు వస్తున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి భవిష్యత్ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి కష్టాలను కొనితెచ్చుకున్నట్లుగా అవుతోంది.. తాజాగా భద్రాచలం ఎమ్మెల్యే సీసీ ఉద్యోగాలు ఇప్పిస్తాననే పేరుతో సృష్టించిన అరాచకం హస్తాన్ని అగమ్య గోచరంలో పడేసేలా చేసింది.. సీసీ చేసిన భారీ దోపిడీ భవిష్యత్ రాజకీయాల్లో కాంగ్రెస్ కి తీరని నష్టమేనన్న అభిప్రాయం రాజకీయ విశ్లేషకులు వ్యక్తమవుతున్న నేపథ్యంలో భద్రాచలం నియోజకవర్గం లో ఆ పార్టీ పరిస్థితి కకావికలమవుతుంది**

దేనికి సమర్థించాలో... దేన్నీ ఖండించాలో తెలియని ఆగమ్య గోచరమైన పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు ఉన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వేదికగా సాక్షాత్తు ఎమ్మెల్యే సీసీ నిరుద్యోగ యువతను ఉద్యోగాలు ఇప్పిస్తాననే పేరుతో చేసిన ఘరానామోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాలపై పడింది. సీసీ వ్యవహారం అధికార పార్టీకి తీరని నష్టం కలిగించేలా ఉందనేది వాస్తవిక పరిస్థితి. నిరుద్యోగ యువత ఆశలను ఆసరాగా చేసుకుని ఎమ్మెల్యే ఆసరాగా చేసుకుని ఫేక్ అపాయింట్మెంట్ ఆర్డర్లు సృష్టించి ఉద్యోగాల మాటున సీసీ చేసిన దోపిడీ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి మైనస్ లా మారింది. సీసీ చేసిన ఈ ఘనకార్యానికి ముందే మరో ఇద్దరు ఎమ్మెల్యే అనుచరులు చేసిన మోసాలు సైతం పార్టీ భవిష్యత్తును దెబ్బ కొట్టేలా చేసాయి . అయితే తాజాగా ఎమ్మెల్యే సీసీ ఉద్యోగాల పేరుతో రూ. 10 కోట్లు వసూలు చేయడం సంచలనంగా మారింది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోనే జరిగిన ఈ ఈత తంగం ఎమ్మెల్యేకి తెలియకుండా జరుగుతుందా అనే ప్రశ్నల వ్యక్తం అవుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారంలో ఆచితూ వ్యవహరించాల్సిన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సమర్ధించుకునే వ్యవహారాలు పార్టీని మరింత ఇబ్బందికర పరిస్థితిలోకి నెట్టేస్తున్నాయనిది సత్యం. ఇసుక ర్యాంపుల్లో దోపిడీ చేశారనో అభివృద్ధి పనుల్లో పర్సంటేజ్ నొక్కేశారనో అపవాదులు వస్తే రాజకీయంగా సమర్ధించుకునే ప్రయత్నం చేస్తే పెద్దగా పట్టించుకోకపోవచ్చు. కానీ నిరుద్యోగ యువత ఆశలను అవకాశంగా తీసుకొని వారి వద్ద నుండి లక్షల్లో డబ్బులు వసూలు చేసి ఫేక్ అపాయింట్మెంట్లు ఇచ్చిన వ్యవహారం సమర్ధనీయం కాదనేది కాంగ్రెస్ పార్టీ గుర్తించాలి. ఉద్యోగాలు ఇప్పిస్తానని పేరుతో ఎమ్మెల్యే సీసీ చేసిన ఈ దోపిడీ తతంగం అంతా ఎమ్మెల్యేకి తెలిసే జరిగిందంటూ మరో ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో దాన్ని ఖండించే ప్రయత్నంలో భాగంగా కాంగ్రెస్ నేతల వ్యవహార శైలి చర్చనీయాంశంగా మారుతుంది అమాయక నిరుద్యోగ యువతను మోసం చేస్తే వాస్తవిక పరిస్థితులను అంచనాలు వేయకుండా రాజకీయంగా తప్పించుకునే ధోరణితో సమర్ధించుకునే పనిలో పడడం విమర్శలకు దారితీస్తుంది. ఉద్యోగాల పేరుతో జరిగిన మోసం ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో భవిష్యత్తు రాజకీయ పరిణామాలు ఎలా ఉండబోతాయో అన్న అంశంపైనే చర్చలు సాగుతున్నాయి. ఎమ్మెల్యే పక్కన ఉండే ఒక సీసీ ఆయనకు తెలియకుండానే రూ. రూ 10 కోట్లు ఎలా వసూళ్లు చేయగలుగుతారు అనే ప్రశ్నలకు కాంగ్రెస్ పార్టీ నేతలు ముందుగా సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది నిత్యం ఎమ్మెల్యే ఉండే క్యాంపు కార్యాలయం కేంద్రంగా జరిగిన ఈ అనైతిక తంతు సమర్ధనీయం కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ దోపిడీ తంతును రాజకీయ కోణంలో కాకుండా క్రిమినల్ వ్యవహారంలా పరిగణించి కోట్లు దండుకునే ప్రయత్నం చేసిన సిసి పై కఠినంగా వ్యవహరించాలని అమాయకుల దగ్గర నుండి ఆయన కాజేసిన సొమ్ములను రికవరీ చేయాలనే డిమాండ్లు బలంగా వస్తున్నాయి ఈ తరుణంలోకాంగ్రెస్ పార్టీ నేతలు రాజకీయంగా యుద్ధం చేసే ప్రయత్నాలు చేయడం సమర్ధించుకునే పనిలో పడటం భవిష్యత్తులో మంచిది కాదనే విషయాన్ని గుర్తించాలి

## ఎమ్మెల్యేనే సూత్రధారి - బి.ఆర్.ఎస్

క్యాంప్ కార్యాలయం కేంద్రంగా సిసి చేసిన రూ. 10 కోట్ల వసూళ్ల దోపిడీ వెనక కచ్చితంగా ఎమ్మెల్యే హస్తముందంటూ బి ఆర్ఎస్ పార్టీ ధ్వజమెత్తుతోంది భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇలాంటి అనై తికమైన సంఘటనలు కొత్తేమీ కాదని గతంలో కూడా అడ్డగోలు పశువులను ఎమ్మెల్యే అనుచరులు చేసిన పరిస్థితి ఉందని ఆరోపిస్తున్నారు. అయితే గ తానికి భిన్నంగా ఈసారి నిరుద్యోగులను మోసం చేయడం క్షమించరాని నేరమంటూ గులాబీ నేతలు మండిపడుతున్నారు. భద్రాచలం నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్ బాధితులకు న్యాయం జరిగే వరకూ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ దోపిడీ వ్యవహారంలో న్యాయం జరిగే వరకూ ఎంతవరకైనా పోతామని పోరాడుతామని రావులపల్లి చెబుతున్నారు. నిరుద్యోగుల లక్ష్యంగా సాగిన ఈ అధర్మ వ్యవహారం పట్ల ఉన్నత స్థాయి అధికారులు సైతం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు అధికార పార్టీ అని మంత్రులు అండ ఉందనే పేరుతో నిరుద్యోగుల ఉసురుపోసుకున్న వ్యక్తులకు మద్దతుగా ఉంటే భవిష్యత్తులో రాజీలేని పోరాటాలకు టిఆర్ఎస్ సిద్ధపడుతుందంటూ హెచ్చరించారు. ఈ మొత్తం వ్యవహారం వెనక ఉన్న సూత్రధారులను పాత్రధారులను వెలుగులోకి తేవాలని భవిష్యత్తులో ఇలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీవ్రంగా ఉండాలని ఆ పార్టీ అభిప్రాయపడింది. కాగా ఎమ్మెల్యే సీసీ చేసిన దోపిడీ ఘటన రాజకీయంగా వేడెక్కుతున్న నేపథ్యంలో అటు బి ఆర్ ఎస్ ఎట్ కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల యుద్ధం కారస్థాయికి చేరుతుంది గులాబీ పార్టీకి గట్టిగా కౌంటర్ ఇవ్వాలని తాపత్రయంతో కాంగ్రెస్ నేతలు చేస్తున్న ప్రయత్నాలు సమర్ధించుకోవడం ఈ ప్రత్యేక అంశంలో మాత్రం ప్రజావ్యతిరేకతను కూడగట్టుకుంటుంది అనేది నగ్నసత్యం

